@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శనివారం, 07 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజిలు: 04



# అల్పాహారం.. అద్భుతం

## 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'తో నవశకానికి నాంది

- పిల్లలు బడిలో అర్ధాకలితో ఉండకూడదని సర్కారు నిర్ణయం
- రాష్ట్ర వ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభం
- శ్రీకారం చుట్టిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్ 6:**

ప్రజాహితం కోసం సీఎం కేసీఆర్ దూరదృష్టితో తీసుకునే నిర్ణయాలకు ఎవరైనా సలాం కొట్టాల్సిందే.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయణింపజేసి దేశానికే దిశానిర్దేశంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందిస్తుండగా.. మానవతా దృక్పథంతో మరో అడుగు ముందుకేశారు. ఎంతో మంది పేదలు కష్టాన్ని నమ్ముకొని పొద్దుగాలనే పొలం పనులకు వెళ్తుండగా, వారి పిల్లలకు సరైన ఆహారం లేక ఉదయం వేళలో ఖాళీ కడుపుతో పాఠశాలకు వెళ్తున్నారు. దీంతో దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులు అర్ధాకలితో అలమటించరాదనే ఉద్దేశంతో 'సీఎం అల్పాహారం పథకం' ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు శుక్రవారం మిగతా 2లో..



# రెండు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్?

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్6:**

దేశంలోని పలు రాష్ట్రాల్లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల నోటిఫికేషన్‌కు సంబంధించిన వార్తలు జాతీయ మీడియాలో తెరపైకి వస్తున్నాయి. తాజాగా దీనికి సంబంధించిన కీలక అప్‌డేట్ వచ్చింది. తెలంగాణ సహా రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరాం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 8 లేదా 10 తేదీల్లో ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేయనుంది. నవంబర్ రెండో వారం లేదా డిసెంబర్ మొదటి వారంలో ఎన్నికలు జరుగుతాయి. డిసెంబర్ 10 నుంచి 15 మధ్య ఓట్ల లెక్కింపు ఉంటుంది. అయితే, దీనిపై ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు.


# టీచర్ల బదిలీలపై హైకోర్టు స్టే

## రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

### రంగారెడ్డి జిల్లా టీచర్ల పిటిషన్‌పై నిర్ణయం..19న మళ్లీ విచారణ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్ 6:**

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు మళ్లీ ఆటంకం ఏర్పడింది. స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీల బదిలీలను నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా టీచర్లు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం పై బదిలీలపై ఈ నెల 19 వరకు స్టే విధించింది. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితా సిద్ధమయ్యే వరకు బదిలీలు ఆపాలని, నిబంధనలకు విరుద్ధంగా కోటాకు మించి రంగారెడ్డి జిల్లాకు అదనంగా టీచర్లను బదిలీ చేశారని, వీలైనంత త్వరగా జాబితా సిద్ధం చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ స్కూల్ అసిస్టెంట్లు మిగతా 2లో..



# కాంగ్రెస్‌లో ఎవరైనా సీఎం కావొచ్చు

## ఎప్పుడో ఒకసారి నేనూ అవుతా..!

### ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు




**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్6:**

నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి వేముల వీరేశం భారీ ర్యాలీతో నిర్వహించారు. నకిరేకల్ చౌరస్తాలో జరిగిన సభలో వేముల వీరేశం, మధు యాష్కీ గౌడ్, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు మిగతా 2లో..

# కృష్ణా ట్రిబ్యునల్‌పై గెజిట్

- బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు టీవోఆర్
- విభజన చట్టంలో సెక్షన్ 89కు కొనసాగింపు
- గతంలో చేసిన కేటాయింపులపై విచారణ
- ఏపీ, తెలంగాణలకు పునఃకేటాయింపులు
- గోదావరి డైవర్షన్ ద్వారా జలాలు కూడా..
- నివేదిక సమర్పణకు మూడేండ్ల కాలపరిమితి



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్ 6:**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీకి సంబంధించి బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యున్‌లకు అధికారాలు కట్టబెడుతూ కేంద్రప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. బుధవారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం మేరకు జారీచేసిన టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీవోఆర్)ను మిగతా 2లో..

# అసంతృప్త నేతల రాజీనామాలు

## బీఆర్ఎస్‌కు రేఖానాయక్, కసిరెడ్డి గుడ్‌బై



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్6:**

బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ఖానా పూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రకటించారు. పార్టీ లో మహిళలకు గౌరవం ఇవ్వడం లేదని విమ ర్శించారు. తనను కాదని కేటీఆర్ మిగతా 2లో..

# అభ్యర్థుల ప్రకటన మరింత ఆలస్యం?

## రాష్ట్రంలో వామపక్షాలతో పొత్తులపై చర్చలు

### సీపీఐకి మునుగోడు, సీపీఎంకి హుస్నాబాద్ ఇచ్చే అవకాశం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్6:**

అభ్యర్థుల ప్రకటన ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నట్లు.. కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రధానంగా జాతీయస్థాయిలో వామపక్షాలు కలిసొస్తున్నందున రాష్ట్రంలో పొత్తులపై చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రెండు పార్టీలు చెరో రెండు ఇవ్వాలని మిగతా 2లో..



# మూడోసారి అధికారంలోకి కేసీఆర్..

- కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు..
- రేవంత్ ఆర్ఎస్ఎస్ వ్యక్తి
- కాంగ్రెస్ దారుణాలు ప్రత్యక్షంగా చూశాం
- హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్6:**

తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్.. ఆర్ఎస్ఎస్ వ్యక్తి అని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. తెలంగాణ ముస్లిం పట్ల కాంగ్రెస్ పార్టీకి విద్వేషం ఉన్నట్లు మిగతా 2లో..



నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596

FOCUS TV TELUGU

నేటి ఫోకస్ న్యూస్

శనివారం, 07 అక్టోబర్, 2023

# తెలంగాణలో కుటుంబపాలన అంతమవడం ఖాయం

**– బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్6:**

దేశంలో ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబ పార్టీలేనని.. బీజేపీ ఒక్కటే జాతీయ పార్టీ అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పష్టం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం ఔషాపూర్?లోని వీబీఐటీ కళాశాలలో జరిగిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విమర్శనాస్త్రాలు సంధించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్?కేసర్ మండలం ఔషాపూర్‌లోని వీబీఐటీ కళాశాలలో జరుగుతున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విమర్శనాస్త్రాలు సంధించారు. దేశవ్యాప్తంగా ఉన్న పార్టీల్లో బీజేపీ ఒక్కటే జాతీయ పార్టీ అని స్పష్టం చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్.. ప్రస్తుతం ప్రాంతీయ స్థాయికి పడిపోతోందని విమర్శించారు. నేడు దేశంలో ప్రాంతీయ పార్టీలన్నీ జాతీయ స్థాయికి ఎదుగుతున్నాయన్నారు. ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబ పార్టీలేనని విమర్శించారు. ఎన్నో ఏళ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణను ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు.స్థిరమైన ఆర్థిక వ్యవస్థ కేవలం భారత దేశంలోనే ఉందని నడ్డా పేర్కొన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం గడిచిన తొమ్మిదేళ్లలో రూ.9 లక్షల కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. కమలం వికసిస్తుంటే.. కేసీఆర్ భయపడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబ పార్టీలేనని దుయ్యబట్టారు. ఎస్పీ, ఆర్జేడీ, టీఎంసీ, జేఎంఎం, తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కూడా కుటుంబ పార్టీలేనని విమర్శించారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద దేశ వ్యాప్తంగా 4 కోట్ల ఇళ్లను కేంద్రం నిర్మించిందన్న నడ్డా.. తెలంగాణలో కేసీఆర్ రెండు పడక గదుల ఇళ్లను ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. మోదీ నేతృత్వంలో దేశం అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. దేశ వ్యాప్తంగా గరిబ్ కళ్యాణ్ యోజన కింద 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ సరఫరా చేసిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. ఈ పథకంలో తెలంగాణకు చెందిన రెండు కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో దేశంలో పేదరికం తగ్గిందని ఐఎమ్ఎఫ్ తెలిపిందన్నారు. కౌన్సిల్ సమావేశం నుంచి ప్రతి ఒక్కరూ గ్రామాలకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని మొదలెట్టాలని పిలుపునిచ్చారు. "దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల్లో బీజేపీ ఒక్కటే జాతీయ పార్టీ. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్.. ప్రస్తుతం ప్రాంతీయ పార్టీ స్థాయికి పడిపోతోంది. దేశంలో ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబ పార్టీలే. తెలంగాణలో కమలం వికసిస్తుంటే కేసీఆర్? భయపడుతున్నారు. తెలంగాణలో కేసీఆర్? పాలన.. రజాకార్ల పాలనను తలపిస్తోంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్? కుటుంబ పాలనకు.. ప్రజలు చరమగీతం పాడతారని అన్నారు.



## వైభవంగా శ్రీసోమేశ్వర ఆలయంలో 'ఆరుద్రోత్సవం

**– 108 లీటర్ల ఆవు పాలతో ఏకాదశ రుద్రాభిషేకం**

**పాలకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 06:**

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని ఆరుద్రోత్సవం కార్యక్రమం మేళతాళాలు అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకం ఆవు పాలు 108 లీటర్ల తో అభిషేకం గర్భాలయ దీపోత్సవం పుష్పాలంకరణ విశేష నీరాజనములు మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు.ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో 15 గ్రామాల నుండి తరలివచ్చిన భజన బృందాలుభజన బృందాలచే నిర్వహించిన భజనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న అర్చకులు ధర్మకర్తలు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ఎంబీసీ చైర్మన్ పదవి సంచార జాతులకు కేటాయించాలి



**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 06:**

రాష్ట్రంలో ఎంబీసీ చైర్మన్,డైరెక్టర్ పదవులను అత్యంత వెనుకబడిన కులాలుగా గుర్తింపు పొందిన 36 కులాల వారికే ఇవ్వాలని సంచార జాతుల ఎంబీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి భూపతి కుమార్ కోరారు.పట్టణ కేంద్రంలో నిర్వహించిన సంచార జాతుల సంఘం సమావేశంలో భూపతి కుమార్ మాట్లాడారు. ఎంబీసీ కేటగిరికి చెందని వ్యక్తిని చైర్మన్ గా ప్రకటించడం సరికాదన్నారు. గతంలోనూ ఎంబీసీ చైర్మన్ గా ఇతర కులాల వ్యక్తిని నియమించారని, దీంతో ఎంబీసీ కేటగిరికి చెందిన నాయకులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంచార జాతుల సమస్యలను అర్థం చేసుకొని ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణమని, అదే తరహాలో చైర్మన్ ను సంచార జాతుల నుంచి నియమించాలని కోరారు.ఎంబీసీలు ఇప్పటికే అనేక సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నారన్నారు. ఎంబీసీల కోసం పనిచేస్తున్న వారికి, అన్ని కులాల సమస్యలను పట్టించుకునే వారికి మాత్రమే ఈ పదవులు ఇవ్వాలని ఆయన కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సంచార జాతులకు అందేలా చూడాలన్నారు. సంచార జాతులకు సామాజిక న్యాయం చేకూర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నాయన్నారు. వారు నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి మౌలిక సౌకర్యాలు కల్పించడంతోపాటు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు.

## కోతుల విముక్తికి ఏల సోమసుందర్ కృషి అభినందనీయం..

**– ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషాదయాకర్ రావు**

**దేవరుప్పుల, నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 06:**

మండలంలోని ప్రజలను కోతుల బాధ నుండి విముక్తి కలిగించడానికి ఏల సోమ సుందర్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సోమ సుందర్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తిరుపతి మంకీ క్యాచర్స్ స్పెషల్ టీమ్ ను మండల కేంద్రానికి పిలిపించి శ్రీకారం చుట్టిన విషయం తెలిసినదే. అందులో భాగంగానే మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో కోతుల బెడదతో విద్యార్థులు, పాఠశాల పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కోతులను పట్టే బోన్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయించడం జరిగింది. మంకీ క్యాచర్స్ ఆ బోనుతో దాదాపు 100 కోతులను పట్టారు. ప్రజల బాగు కోసం ఏల సుందర్ కోతుల సమస్య పరిష్కారం దిశగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు వీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుందర్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఆదర్శనీయమని ప్రజల బాగు కోసం కృషి చేస్తున్న సుందర్ ను ఉషా దయాకర్ రావు ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈదునూరి రమాదేవి,మండల రైతు కో–ఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, నాయకులు జోగు వీరాస్వామి, పలుసం నర్సింహులు, బిట్ల నరేష్, ఆలకుంట్ల వెంకన్న, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహారం.. అద్భుతం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభించారు. సీఎం కేసీఆర్ నిర్ణయంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఇది మంచి ఆలోచన అని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు సీఎం కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సర్కార్ బడుల్లో చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయం పూట వారికి అల్పాహారాన్ని అందించేందుకు దాదాపు వీలు ఉండదు. పౌష్టికాహారం అందక పోవడంతో విద్యార్థులు చదువులతోపాటు క్రీడలు, శారీరకంగా ఎదగలేకపోతారు. ఇలాంటి పరిస్థితిల్లో వారికి తోడ్పాటును అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహార పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగానే శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం కేసీఆర్ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ఈ పథకంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**బడుగుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి**

**బీ ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు**

అల్పాహార పథకం పేద విద్యార్థులకు వరమని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. పాఠశాలలో సరస్వతీమాతకు పూజలు చేసిన అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని భుజించారు. దేశంలో ఎక్కడా ప్రవేశపెట్టని విధంగా పాఠశాల విద్యార్థుల కు అల్పాహార పథకాన్ని తెలంగాణలో నిర్వహించడంపై సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థులు అర్ధాకలితో చాలా మంది పొద్దగాల పాఠశాలకు వస్తారని, వారికి ఈ పథకం ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మాగౌడ్, రైతుబంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మార్కెట్ కమి టీ చైర్‌పర్సన్ అరుణ, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

# టీచర్ల బదిలీలపై హైకోర్టు స్టే

(మొదటి పేజీ తరువాయి..)

ఎస్.గోపీకృష్ణ, మరో నలుగురు హైకోర్టులో శుక్రవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. తాము రంగారెడ్డి జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలుగా పనిచేస్తున్నామని, రాష్ట్రపతి ఉత్తర్వులు, 2018లోని నిబంధనల ప్రకారం స్థానికులమని పిటిషనర్లు తెలిపారు. చాలా కాలం తరువాత రాష్ట్ర ప్రభుత్వం వివిధ క్యాడర్ల టీచర్ల బదిలీ, పదోన్నతులకు అవకాశం కల్పిస్తూ జీవో నం.5 జారీ చేసిందని పేర్కొన్నారు. అధికారులు రూపొందించిన సీనియార్టీ జాబితాపై పిటిషనర్లు అభ్యంతరం లేవనెత్తారు. ఇతర జిల్లాల వారిని జాబితాలో చేర్చి ప్రచురించారని ఆరోపించారు. ఇది స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌లోని 38(డి) నిబంధనకు విరుద్ధమని తెలిపారు. సీనియారిటీ తుది జాబితా సిద్ధమయ్యే వరకు బదిలీలు ఆపాలి అని విజ్ఞప్తిచేశారు. ఈ వివరాలు విన్న న్యాయమూర్తి.. టీచర్ల బదిలీలను తాత్కాలికంగా నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను ఈనెల 19కి వాయిదా వేశారు.

# అసంతృప్త నేతల రాజీనామాలు

(మొదటి పేజీ తరువాయి..)

స్నేహితుడైన జాన్సన్‌నాయక్‌కు టికెట్ కేటాయించారని ఆవేద న వ్యక్తం చేశారు. మరోవైపు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి.. దిల్లీలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో కన్నీటి పర్యంతమయ్యారు. జాన్సన్?నాయక్? ఖానాపూర్?లో ఎలా గెలుస్తారో చూస్తానని బీఆర్?ఎస్?కు సవాల్? విసిరారు. నియోజకవర్గంలో 200 కోట్లతో అభివృద్ధి చేస్తామని నిధులు మంజూరు చేసి.. ఇప్పుడు ఆ పనులను నిలిపివేసారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీయా లేదా వేరే పార్టీలో చేరడమా .. తదుపరి కార్యచరణను త్వరలో ప్రకటిస్తానని స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్?లోకి వలసలు పెరుగుతున్నాయి. బీఆర్?ఎస్?, బీజేపీ సహా ఇతర పార్టీల నుంచి టికెట్? ఆశించి భంగపడ్డ నేతలు హస్తంపార్టీ బాట పడుతున్నారు. తాజాగా కల్వకుర్తి నియోజక వర్గం నుంచి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తన అనుచరగణంతో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అచ్చంపేట నియోజక వర్గంలోనూ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్?ఎస్?ను వీడి కాంగ్రెస్?లో చేరారు. తన అనుచరులతో కలిసి దిల్లీకి వెళ్లిన కసిరెడ్డి.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పార్టీ నేత వంశీచంద్‌రెడ్డితో కలిసి ఏఐసీసీ కార్యాలయానికి వెళ్లారు. పార్టీలో చేరేందుకు వచ్చిన నేతలకు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, ఇతర నాయకులు స్వాగతం పలికారు. బీఆర్?ఎస్?లో ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి.. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి అసెంబ్లీ స్థానం నుంచి టికెట్ ఆశించారు. కేసీఆర్? ఇటీవల ప్రకటించిన జాబితాలో కల్వకుర్తి టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యేకే ఇవ్వటంతో కసిరెడ్డి అసంతృప్తికి గురయ్యారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేతలతో చర్చలు జరిపిన ఆయన.. బీఆర్?ఎస్?కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నియోజక వర్గాల వారీగా గమనిస్తే కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్?కర్నూల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, గద్వాల నియోజకవర్గం నుంచి జడ్పీ ఛైర్?పర్సన్ సరిత, వనపర్తి నియోజకవర్గం నుంచి మంత్రి నిరంజన్ రెడ్డికి ప్రధాన అనుచరునిగా ఉన్న పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, కొడంగల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్?రెడ్డి ఇలా కీలకమైన నేతలంతా కాంగ్రెస్ లో చేరారు.

# కాంగ్రెస్‌లో ఎవరైనా సీఎం కావొచ్చు

(మొదటి పేజీ తరువాయి..)

కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం కావచ్చు.. కానీ, బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ తరువాత కేటీఆర్ మాత్రమే సీఎం అవుతారు అని ఆయన విమర్శించారు. మన లక్ష్యం సీఎం పదవి కావొద్దు.. ఎప్పుడో ఒకసారి నేనూ కూడా సీఎం అవుతా.. పదవుల మీద నాకు ఆశ లేదు.. ఆశ ఉంటే ఆనాడు మంత్రి పదవి వదిలి పెట్టే వాడిది కాదు అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే మన లక్ష్యం అని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఒకొక్క నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా.. తెలంగాణలో గెలిచేది కాంగ్రెస్ అభ్యర్థులే.. బీఆర్ఎస్ కండువా కప్పుకుంటేనే దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తున్నారు అంటూ ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ లతో కేసీఆర్ కు జ్వరం వచ్చింది అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి అదేశాల మేరకు పని చేస్తా అని వేముల వీరేశం అన్నారు. కాంగ్రెస్ ను అధికారంలోకి రావడానికి పనిచేస్తా.. సీనియర్ కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి వేముల వీరేశంను మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాను అని మధు యాష్కీ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ 25 సీఎట్లకే పరిమితం అవుతుందని నాకు సమాచారం ఉంది.. తెలంగాణ వచ్చిన తరువాత అమరులను, వీరులను, నేతలను కేసీఆర్ మరిచిపోయారు.. కేసీఆర్ పాలనలో తెలంగాణ సంపద దోపిడీకి గురవుతుంది అని మధు యాష్కీ గౌడ్ పేర్కొన్నారు.

# అభ్యర్థుల ప్రకటన మరింత ఆలస్యం?

(మొదటి పేజీ తరువాయి..)

పట్టుబడుతున్నట్లు సమాచారం. సీపీఐ మునుగోడు, హుస్నాబాద్, సీపీఎం కొత్తగూడెంతో పాటు మరొకస్థానం ఖమ్మంలోనే కావాలని కోరుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. డిమాండ్ అధికంగా ఉండడంతో సీపీఐకి మునుగోడు, సీపీఎంకి హుస్నాబాద్ ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ కొత్తగూడెం పొత్తులో భాగంగా సీపీఎంకి ఇవ్వాల్సి వస్తే అక్కడ నుంచి పోటీ చేయనున్న పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి పాలేరుకు.. అక్కడ పోటీ చేయాలనుకుంటున్న తుమ్మలను ఖమ్మానికి మార్పు చేయాల్సి ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్ గెలుస్తుందని ప్రజల్లో ప్రచారం జరుగుతుండడంతో.. మరికొందరు పార్టీలోకి వచ్చేందుకు.. సిద్ధంగా ఉండడంతో చర్చల స్థాయిలో ఉన్నందున ఏదోకటి తేలేవరకు అభ్యర్థుల ప్రకటన జాప్యం జరగనుందని తెలుస్తోంది. దసరా నవరాత్రుల సమయంలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తారని.. కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలుస్తోంది. మరోవైపు అభ్యర్థుల ప్రకటన వెలువడిన వెంటనే.. తలెత్తే అసంతృప్త జ్వాలలను విజయవంతంగా చల్లార్చేందుకు కాంగ్రెస్ పార్టీ భారీ కసరత్తు చేస్తోంది. 119 నియోజకవర్గాలకు అభ్యర్థుల ప్రకటన జరిగిన మరుక్షణమే అసంతృప్తులను ఓదార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టేందుకు కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఏ ఒక్కరు కూడా అసంతృప్తికి లోను అవ్వకూడదని.. ఏఐసీసీ భావిస్తోంది. అభ్యర్థుల గెలుపునకు ఆటంకం ఏర్పడుతున్నట్లు పార్టీ భావిస్తోంది. సీడబ్ల్యూసీ సమావేశాల సందర్భంగా 119 నియోజకవర్గాలలో బయట రాష్ట్రాల నుంచి వచ్చిన ముఖ్య నాయకుల పర్యటన నిర్వహింపజేసి.. ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు హామీల గ్యారెంటీ కార్డు జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్ మినహా.. ఇతర రాష్ట్రాల నుంచి అనుభవం కలిగిన కాంగ్రెస్ నాయకులను తెలంగాణలో మోహరింప చేయనున్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో ట్రబుల్ షూటర్‌ను అందుబాటులో ఉంచి.. అసంతృప్తి చెలరేగకుండా బుజ్జగింపుల ద్వారా నియంత్రించే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. మొదటి స్టేజీలో బయట నాయకుల వల్ల కాకుంటే.. అప్పటికే ప్రాంతాలవారీగా రంగంలోకి దించిన నాయకుల ద్వారా బుజ్జగింపు కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగానే 119 నియోజకవర్గాలలో 15 నియోజకవర్గాలను ఒక డివిజన్‌గా పరిగణించి.. ఒక్కో డివిజన్‌కు జయరాం రమేశ్, దిగ్విజయ సింగ్, వీరప్పమొయిలీ, అశోక్ చౌహాన్, పృథ్వీరాజ్ చౌహాన్.. సుశీల్ కుమార్ షిండే తదితరులను బరిలోకి దింపనున్నారు. కింది స్థాయిలో పరిష్కారంకానీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయనున్నారు.

## ఓవైసీ కుటుంబానికి కట్టు బానిసలుగా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది

**– తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,అక్టోబర్6:** ఓవైసీ కుటుంబానికి కట్టు బానిసలు గా బీఆర్ఎస్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అసదుద్దీన్ చేతిలో స్టీరింగ్ ఉన్న ప్రభుత్వాన్ని సాగనంపి సస్యశ్యామల తెలంగాణ సాధించాలని, మహిళల అవమానం చేసిన పార్టీ, రజాకార్ల పార్టీ , ఎంఐఎం పార్టీ హైదరాబాద్ లో పుట్టింది అలాంటి పార్టీ తో పొత్తు పెట్టుకుంటారు కేసీఆర్ అని ఆయన ధ్వజ మెత్తారు. కేసీఆర్ కూడా మహిళ వ్యతిరేకి అని, మహిళ మంత్రి లేని ప్రభుత్వం నడిపాడన్నారు కిషన్ రెడ్డి. తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలు కూడా మహిళ బిల్లు ఓటింగ్ కు దూరంగా ఉన్నారని, తెలంగాణ లో మహిళల ఓట్లు అడుగే హక్కు కాంగ్రెస్ కు లేదన్నారు.

# మూడోసారి అధికారంలోకి కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి..)

పేర్కొన్నారు. కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డి.. గతంలో బీజేపీ నేత కిషన్ రెడ్డితో కలిసి పని చేసినట్లు ఆరోపించారు. విద్యార్థి దశలో ఏబీవీపీలో ఉన్నాడని, ఆ తర్వాత ఆర్ఎస్ఎస్‌కు వెళ్లాడని, అక్కడ నుంచి బీజేపీలోకి వెళ్లినట్లు రేవంత్‌పై విమర్శలు చేశారు. బీజేపీ నుంచి చంద్రబాబును రేవంత్ ఆశ్రయించాడని ఓవైసీ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దు అని తమ పార్టీ కార్యకర్తలకు ఓవైసీ హితబోధ చేశారు. దేశంలో కాంగ్రెస్ ఎటువంటి దారణాలకు పాల్పడిందో తాను ప్రత్యక్షంగా చూసినట్లు చెప్పారు. రాజస్థాన్‌లో జునైద్‌ను సజీవంగా కాల్చి చంపారన్నారు. కానీ అతని కుటుంబాన్ని ఇంత వరకు ఆదుకోలేదన్నారు. తాము కర్నాటక నుంచి తెలంగాణకు వచ్చినట్లు కాంగ్రెస్ ఆరోపించిందని, కానీ తాము బాబా ఆజమ్ ఖాన్ వారసులమని ఓవైసీ స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం కేసీఆర్.. మూడవ సారి అధికారంలోకి వస్తారని ఎంపీ పేర్కొన్నారు. రాజకీయాల్లో ముస్లింల ప్రాతినిధ్యం లేకపోవడానికి కారణం నెహ్రూ, పటేల్ అని ఆరోపించారు. మనకు విచిత్రమైన ప్రధాని ఉన్నారని అన్నారు. కర్నాటకకు కేసీఆర్ పైసలు ఇచ్చినట్లు ప్రధాని ఆరోపించారన్నారు. ప్రధాని విద్వేషాలను పెంచుతున్నారని, ఇది 2014 నుంచి మరీ ఎక్కువైందన్నారు. బీజేపీలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే, ఒక్క ముస్లిం ఎంపీ లేరన్నారు, ముస్లిం మంత్రిలేరన్నారు. మౌనంగా కూర్చోవడానికి తాము రాలేదని, మౌనంగా ఉన్నవాళ్లు ఖతం అవుతారని, తాము పోరాడేందుకు వచ్చినట్లు ఓవైసీ చెప్పారు.

# కృష్ణా ట్రిబ్యునల్‌పై గెజిట్

(మొదటి పేజీ తరువాయి..)

శుక్రవారం రాత్రి గెజిట్‌లో ప్రచురించారు. గోదావరి జలాల మళ్లింపు ద్వారా కృష్ణాలోకి వచ్చే జలాలపై కూడా విచారణ జరపాలని సూచించింది. మూడేండ్లలో విచారణ పూర్తిచేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం కృష్ణా జలాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులు, ప్రతిపాదించిన ప్రాజెక్టులవారీగా కేటాయించాల్సి ఉన్నది. నీటిలభ్యత తక్కువగా ఉన్నప్పుడు ప్రాజెక్టులవారీగా వినియోగించుకోవడానికి ఆపరేషన్ ప్రొటోకాల్‌ను రూపొందించాల్సి ఉన్నది. ఆ మేరకు విచారణ చేపట్టాలని ఇప్పటికే బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ –2కు కేంద్రం టీవోఆర్ జారీ చేసింది. ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 కింద చేపట్టిన విచారణ యథాతథంగా కొనసాగుతుంది. దానితోపాటు ట్రిబ్యునల్–1 ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీలతో, ఇతర కేటాయింపులు ఏమైనా ఉంటే వాటిపై కూడా బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ –2 విచారణ కొనసాగిస్తుంది. పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మళ్లించడంతో కృష్ణాలో ఏర్పడిన 80 టీఎంసీల మిగులు జలాల్లో ఉమ్మడి ఏపీకి 45 టీఎంసీలను కేటాయించారు. ఆ జలాలను నాగార్జునసాగర్ ఎగువన మాత్రమే వాడుకోవాల్సి ఉన్నది. ఆ 45 టీఎంసీల జలాలపైనా ట్రిబ్యునల్ విచారణ జరిపి ఏపీ, తెలంగాణకు పంచాల్సి ఉన్నది. అంతరాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం 1956 సెక్షన్ 5(1) ప్రకారం ట్రిబ్యునల్–2 విచారణ జరిపి నివేదిక సమర్పించాలి.

## కేయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పిన మంత్రి కేటీఆర్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–అక్టోబర్6:**

కేయూలోని పరిణామాలను మంత్రి కేటీఆర్ కు విద్యార్థులు వివరించారు. దీంతో స్పందించిన కేటీఆర్ యూనివర్సిటీలో జరిగిన పరిణామాల నేపథ్యంలో విద్యార్థులకు జరిగిన ఇబ్బందులపై క్షమాపణ చెప్పారు. రాంపూర్ లో ఐటి పార్క్ వద్ద మంత్రి కేటీఆర్ ను కేయు విద్యార్థులు కలిశారు. విద్యార్థుల డిమాండ్స్ పై సానుకూలంగా స్పందించారు. విద్యార్థులపై పెట్టిన కేసులు నెత్తివేయాలని సిపికి ఆదేశించారు. యూనివర్సిటీలోని సమస్యలపై ఉన్నత విద్యాశాఖ ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆశావర్కర్ల సేవలు గుర్తున్నాయ్.. త్వరలో పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. వరంగల్ లో మంత్రి పర్యటన కొనసాగుతుంది. రాంపూర్ ఐటి పార్క్ లో టెక్నాలజీ సాఫ్ట్ వేర్ కంపెనీ ని ప్రారంభించారు.అనంతరం ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రిని ఆశా వర్కర్లు కలిసి మాట్లాడారు. దేశంలో ఎక్కడలేని విధంగా ఆశ వర్కర్లకు జీతాలు ఇస్తున్నామని తెలిపారు. ఎవరో.. రెచ్చకొడితే మీరు ధర్నాలు చెయ్యకండని సూచించారు. కారోన టైంలో మీరు చేసిన సేవలు గుర్తు ఉన్నాయన్నారు. త్వరలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. అనంతరం హన్మకొండ ప్రగతినగర్ లోని 15 , సేవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (మురుగునీటి శుద్ధి కేంద్రం) ను, నిట్ ప్రాంతంలో జంక్షన్ ను, రూ. 30 లక్షల నిధులతో నిర్మించిన ఎన్ఐటి జంక్షన్, మడికొండ ఐటీ పార్క్ లో క్వాడ్రాంట్ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో.. మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, ఎమ్మెల్యేలు, ఎంపీ దయాకర్ పాల్గొన్నారు.

# పార్టీకి బలాన్నిచ్చేది వరంగల్

- ఉద్యమానికి ఊపిరిలూదింది ఓరుగల్లునే
- సంక్రాంతికి వచ్చే గగ్గిరెద్దుల్లను నమ్మొద్దు
- ఓరుగల్లుకు ఎప్పుడూ రుణపడి ఉంటా
- బహిరంగ సభలో మంత్రి కేటీఆర్



**నేటి ఫోకస్ న్యూస్, వరంగల్-అక్టోబర్6:** తెలంగాణ ఉద్యమ సమయంలో వరంగల్, హనుమకొండనే కదన రంగమైంది.. ఉద్యమానికి కేంద్ర బిందువైంది అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. పార్టీకి ఎప్పుడు బలం కావాలన్న మనం అతిపెద్ద ప్రజాగర్జన, బహిరంగ సభ ఇదే వరంగల్ గడ్డ, హనుమకొండ నియోజకవర్గంలో పెట్టుకున్నాం. 23 ఏండ్లలో ఎన్నో సందర్భాల్లో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదింది ఈ ఓరుగల్లు గడ్డనే. మీకందరికి రుణపడి ఉంటాం. ఓరుగల్లు బిడ్డలకు శిరసు వంచి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా నని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. వరంగల్‌లో వేల కోట్ల రూపాయాలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు రాగానే సంక్రాంతికి గంగిరెద్దుల్లోళ్లు వచ్చినట్లు ప్రతిపక్షాలు వస్తాయి. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టు.. కేసీఆర్ పథకాలను కాపీకొట్టి, నాలుగు ఓట్లు డబ్బాలో వేయించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. చరిత్రలో వాస్తవాలు దాచిన దాగవు అని మంత్రి తెలిపారు. 1956లో హైదరాబాద్ సంస్థానం ఒక రాష్ట్రంగా ఉంటే.. బలవంతంగా తీసుకుపోయి ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్సే. 1968లో తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఖమ్మం, వరంగల్‌లో అందరూ కలిసి కదం తొక్కితే, ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడితే ఆ రోజు కర్కశకంగా 370 మంది పిల్లల్ని పిట్టల్లా కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీనే. తెలంగాణ ప్రజలు 1971లో మర్రి చెన్నారెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రజా సమితికి ఆనాటి పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాలకు గానూ 11 స్థానాలను గెలిపించారు. మొత్తం భారతదేశానికి వినపడేటట్టు తీర్పు ఇచ్చారు. మా తెలంగాణ మాకు ఇవ్వాలని ఇందిరా గాంధీని డిమాండ్ చేశారు. మళ్లీ మోసం చేసి 11 మంది ఎంపీలను కాంగ్రెస్‌లో కలుపుకున్నారు. తెలంగాణ వాదాన్ని తొక్కేశారు. మళ్లీ 30 ఏండ్ల తర్వాత గులాబీ జెండా 2001లో ఎగిరితే.. మళ్లీ అదిరిపోయి తెలంగాణ నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ అందిపుచ్చు కుంది. తెలంగాణ ఇస్తామని 2004లో మాటిచ్చింది. తెలంగాణ తప్పకుండా ఇస్తామని నమ్మబలికి పొత్తు పెట్టుకుంది. అలా 2004 నుంచి 2014 వరకు పదేండ్లు సావగొట్టింది. వేల మంది చావులను కండ్ల చూసింది. మీ అందరి పోరాటంతో ప్రజాశక్తి ముందు తలవంచక తప్పని పరిస్థితి వస్తే అనివార్యంగా కాంగ్రెస్, బీజేపీ కలిసొచ్చాయి. విధి లేని పరిస్థితుల్లోనే తెలంగాణ జపం చేశారని కాంగ్రెస్, బీజేపీపై కేటీఆర్ ధ్వజమెత్తారు.



## ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్6:**

రెండు రోజుల పర్యటన నిమిత్తం లండన్ చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు హీత్రూ విమానాశ్రయంలో ఆ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు, భారత జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారతదేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో శుక్రవారం పబ్లిక్ పాలసీపై ప్రముఖ స్వచ్ఛంద సంస్థ బ్రిడ్జ్ ఇండియా మహిళా రిజర్వేషన్లు ? ప్రజాస్వామ్య ప్రక్రియలో మహిళల భాగస్వామ్యం అనే అంశంపై నిర్వహించనున్న సమావేశంలో కవిత కీలకోపన్యాసం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో యూకే రాజకీయ నాయకులు, ఎన్నారైలు, పౌర సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు హాజరుకానున్నారు. అలాగే లండన్‌లోని అంబేద్కర్ మ్యూజియాన్ని కల్వకుంట్ల కవిత సందర్శిస్తారు. శనివారం ఎన్ఐఏస్ఏయు ఆధ్వర్యంలో జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో సంభాషిస్తారు.



## తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం

- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన కేయిన్స్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్6:**

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. తాజాగా ప్రపంచ స్థాయి కంపెనీ కేయిన్స్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. కేయిన్స్ నిర్ణయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్వాగతించారు. ఈ మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది కేయిన్స్ టెక్నాలజీ సంస్థ. రూ. 2,800 కోట్ల పెట్టుబడితో ఓసాట్, కాంపౌండ్ సెమీ కండక్టర్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమ ద్వారా 2 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. సెమీ కండక్టర్ పరిశ్రమకు ఆతిథ్యం ఇచ్చే ప్రతిష్టాత్మక ప్రపంచ గమ్యస్థానాల లీగ్‌లో తెలంగాణ చేరినందుకు గర్వకారణంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో ఫ్యాక్స్‌కాన్, కార్నింగ్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## ఏడడుగులు వేయకుంటే ఆ వివాహం చెల్లదు

**నేటి ఫోకస్ న్యూస్, అలహాబాద్-అక్టోబర్6:**

ఏడడుగులు, ఇతర సంప్రదాయ తంతు నిర్వహించకుండా జరిగే హిందూ వివాహం చెల్లుబాటు కాబోదని అలహాబాద్ హైకోర్టు పేర్కొన్నది. తనకు విడాకులు ఇవ్వకుండా తనను వదిలేసి తన భార్య ఇంకో వివాహం చేసుకుందని ఒక వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. వధువు, వరుడు కలిసి నడిచే సప్తపది అన్నది హిందూ చట్టంలో అత్యంత ముఖ్యమైన తంతు. అయితే ఫిర్యాదుదారు ఆరోపించినట్టుగా అలాంటిది జరిగినట్టు కన్పించడం లేదని కేసును విచారించిన జస్టిస్ సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేసు వివరాల్లోకి వెళితే స్మృతి సింగ్‌కు సత్యం సింగ్‌తో 2017లో పెండ్లి జరిగింది. అయితే భర్త వేధింపులతో ఇల్లు విడిచి వెళ్లిన స్మృతి అతనిపై కట్నం కోసం వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. విచారణ చేసిన పోలీసులు భర్త సత్యం సింగ్, అత్తమామలపై కేసు నమోదు చేశారు. అయితే తన భార్య రెండో పెండ్లి చేసుకుందని, అందుకే ఇలా కేసు పెట్టిందని భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు దర్యాప్తు జరిపి అది అబద్ధమని నిర్ధారించారు.

## సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు రుణపడి ఉంటాం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్6:** తమ గౌరవం మరింత పెంచేలా ప్రస్తుత వృత్తి పేరును ఉన్నతీకరించాలని నర్సులు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం వివిధ హోదాల్లో పేర్లు మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల సీహెచ్‌సీ నర్సులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇకనుండి స్టాఫ్ నర్స్‌ని నర్సింగ్ ఆఫీసర్‌గా, హెడ్ నర్స్‌ని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2ను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ వన్‌ను చీఫ్ నర్సింగ్ ఆఫీసర్‌గా మార్చడం సంతోషంగా ఉందన్నారు. ఈ నిర్ణయం తీసుకోవడం సీఎం కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైందని పేర్కొన్నారు. వైద్యరంగంలో ఎన్నో మార్పులు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ వృత్తిని గుర్తించి, తమ గౌరవం పెంచేలా ప్రస్తుత వృత్తి పేరును ఉన్నతీకరించినందుకు సంతోషంగా ఫీల్ అవుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని నర్సులు స్పష్టం చేశారు.

## ఆకలి బాధలు తీర్చేందుకు బ్రేక్‌ఫాస్ట్: ఇంద్రకరణ్‌రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, నిర్మల్-అక్టోబర్6:** విద్యార్థుల్లో ఆకలి బాధలు లేకుండా చేసి పిల్లలు పాఠశాలకు హాజరయ్యేలా చూడడంతో పాటు పోషకాహార స్థితిని మెరుగుపరచడం, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం వంటి లక్ష్యాలతో సీఎం కేసీఆర్ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్మల్ నియోజకవర్గం సోన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని ప్రారంభించి చిన్నారులకు అందించే అల్పాహారాన్ని దగ్గరుండి పరిశీలించారు. అనంతరం పిల్లలకు స్వయంగా బ్రేక్‌ఫాస్ట్ వడ్డించిన మంత్రి తాను కూడా చిన్నారులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మానవీయ కోణంలో పేద విద్యార్థులకు ప్రవేశపెట్టిందే సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకమని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. విద్యాశాఖపై ప్రత్యేక శ్రద్ధవహిస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## 10న మిర్యాలగూడకు మంత్రి కేటీఆర్..

**నేటి ఫోకస్ న్యూస్, నల్లగొండ-అక్టోబర్6:** తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్,ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 10వ తేదీన మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించనున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మిర్యాలగూడలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. కేటీఆర్ పర్యటన ఏర్పాట్లపైన సమీక్షించారు. మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేసేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డీఎస్పీ వెంకటగిరి, ఆర్డీవో చెన్నయ్య, వివిధ శాఖల అధికారులకు పాల్గొన్నారు.



## విద్యా వ్యవస్థ సమూల ప్రక్షాళన

- పాఠశాలల బలోపేతానికి సీఎం కెసిఆర్ నిరంతర కృషి: మహేందర్‌రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, వికారాబాద్-అక్టోబర్6:**

గతంలో పాలకుల నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థను సీఎం కేసీఆర్ ప్రక్షాళన చేస్తున్నారని సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శివారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో 27,147 పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకం అమలు చేస్తామన్నారు. దీని ద్వారా 23 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలో నాలుగు పాఠశాలల్లో 602 మంది విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభమైందని, దసరా నుంచి 1052 పాఠశాలల్లో 92,000 మంది విద్యార్థులకు సీఎం అల్పాహార పథకం అమలు చేస్తామన్నారు. మన ఊరు -మనబడి కార్యక్రమంలో జిల్లాలోని 371 పాఠశాలలను రూ.109 కోట్లతో ఆధునికరిస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకం గతంలో 9 తరగతి వరకు ఉండేది. ఇప్పటి నుంచి 9,10 తరగతుల విద్యార్థులకు కూడా సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్,మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, ఎంపీపీ చంద్రకళ పాల్గొన్నారు.

## ఒకే ఇంట్లో నలుగురికి కొలువులు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్6:**

రాష్ట్రంలో బుధవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలు కొన్ని కుటుంబాల్లో ముందే దసరా పండుగను తీసుకొచ్చాయి. రెండు కుటుంబంలో నలుగురికి, మరో రెండు కుటుంబంలో ముగ్గురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు దక్కాయి. కొత్తగా వివాహమైన దంపతులు, అన్నదమ్ములు సైతం పోలీస్ కొలువులు సాధించారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం జమ్లాతండా గ్రామానికి చెందిన మెగావత్ నెహ్రూనాయక్ మారోనిబాయి దంపతుల కుమారులు రమేశ్, సంతోష్, కూతురు రేణుక, కోడలు మలోత్ రోజా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. సంతోష్, రోజా ఏఆర్ కానిస్టేబుల్‌గా, రమేశ్ టీఎస్‌పీఎస్, రేణుక సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోకల్‌దాస్‌తండాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బర్దావల్ రాష్ట్రాబాయి, బర్దావల్ మహిందర్, బర్దావల్ రాజేందర్, యశ్వంత్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మహబూబాబాద్ జిల్లా చింతోనిగుంపు గ్రామానికి చెందిన వంగ సోమనర్సయ్య-మల్లమ్మ ఇద్దరు కొడుకులతోపాటు కోడలు కూడా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని నందిగామకు చెందిన సంగు లక్ష్మి, దుర్గయ్య దంపతుల ముగ్గురు కుమారులు కొలువులు సాధించారు. కామారెడ్డి మద్నూర్ మండలంలోని శేఖాపూర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములకు ఉద్యోగాలు వరించాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం గ్రామానికి చెందిన క ట్కూరి అశోక్‌రెడ్డికి ముగ్గురు కుమారులు లక్ష్మణ్‌రెడ్డి, రాంరెడ్డి, సంప త్‌రెడ్డి కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేటకు చెందిన పెంతల రాజేందర్- కల్పన దంపతులు సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని జమ్లాతండా జీపీలోని తోల్యాతండాకు చెందిన ఆలుమగలు రాథోడ్ రాజు స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్‌గా, వడిత్య సక్కుబాయి ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా రు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డికి చెందిన కొత్త జంట సురేశ్, శిరీష (గురువారం వివాహమైంది) ఖాకీ కొలువులు సాధించారు. సిరికొండ మండలం రావుట్ల గ్రామానికి చెందిన భార్య భర్తలు సుమన్, సౌమ్య, మైలారం గ్రామానికి చెందిన అన్నదమ్ములు గిరిధర్, వాల్మీకి కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం కమ్మపల్లికి చెందిన చిలువేరు రమ-రవి దంపతులు వ్యవసాయ కూలీలు. వీరికి ముగ్గురు పిల్లలు. రెండో కుమారుడు శ్రీకాంత్ జైల్ కానిస్టేబుల్‌గా, కుమార్తె వినీత సివిల్ కానిస్టేబుల్‌గాఎంపికయ్యారు.

# విద్యావ్యవస్థలో సమూల మార్పులు

- తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం
- ఈ పథకం ద్వారా 20 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి: మంత్రి హరీశ్‌రావు



**నేటి ఫోకస్ న్యూస్, రంగారెడ్డి-అక్టోబర్6:**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ కార్యక్రమం చేసినా దానివెనక మానవీయ కోణం ఉంటుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం పేద పిల్లలకు వరమని చెప్పారు. దేశంలో ఇలాంటి అల్పాహార పథకం ఎక్కడాలేదన్నారు. ఇంగ్లిష్ మీడియంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. వెయ్యి గురుకులాలు ఉన్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఆడపిల్ల చదువుకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా 20 లక్షల మంది విద్యార్థులకు లబ్ధిచేకూరుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరుపున సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలి పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే పిల్లలకు పౌష్ఠికాహారం అందిస్తున్నామని మంత్రి చెప్పారు. దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని, ఇది విద్యావ్యవస్థలో సమూల మార్పుతెస్తుందన్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న అన్ని పథకాలు సూపర్ హిట్ అని, ఒక పథకం అమలుచేసే ముందు ప్రజాకోణంలో ఆలోచిస్తారని చెప్పారు. అందుకే అవి విజయవంతం అవుతున్నాయని, సామాజిక మార్పునకు కారణమవుతున్నాయని తెలిపారు. కళ్యాణ లక్ష్మి రూ.లక్ష ఇచ్చే పథకం మాత్రమే కాదని, అది బాల్య వివాహాలను తగ్గించిందని చెప్పారు. చట్టాలతో సాధ్యంకానిది ఒక పథకం చేసిందన్నారు. కేసీఆర్ కిట్ 16 వస్తువులు ఇచ్చే పథకం మాత్రమే కాదు.. వంద శాతం ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు జరుగుతున్నాయని వెల్లడించారు. మిషన్ భగీరథతో సురక్షిత తాగునీరు అందుతున్నదని, తద్వారా సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టాయన్నారు. ఇప్పుడు సీఎం బ్రేక్‌ఫాస్ట్ కేవలం విద్యార్థుల కడుపు నింపే కార్యక్రమం మాత్రమే కాదని.. స్కూల్స్‌లో డ్రాప్ ఔట్స్ తగ్గించి, బడి బాట పట్టించి, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తెచ్చే పథకమని చెప్పారు. 9, 10 తరగతుల విద్యార్థులకు దేశంలో మనం మాత్రమే భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. దసరా తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు అవుతుందని మంత్రి హరీశ్ తెలిపారు. మానవీయ కోణంలో పేద విద్యార్థులకు ప్రవేశపెట్టిందే సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకమని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. విద్యాశాఖపై ప్రత్యేక శ్రద్ధవహిస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రంథయాలనికి శంకుస్థాపన
- గ్రంథాలయాలను పట్టించుకోని గత పాలకులు: జగదీశ్‌రెడ్డి





**నేటి ఫోకస్ న్యూస్, సూర్యాపేట-అక్టోబర్6:**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని, విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తెలిపారు. సూర్యాపేటలోఅత్యాధునిక వసతుల తో మూడు కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి శాస్త్రిలతో కలిసి మంత్రి జశంకు స్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గత పాలకుల హయాంలో శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చిన ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. గ్రంథాలయాలకు ప్రభుత్వం ఇస్తున్న నిధులు, మౌలిక వసతులు కల్పనతో వేలాది మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. ఇటీవల కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలలో 23 మంది యువతీ యువకులు సూర్యాపేట గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. యువ తీ యువకులకు ఉపయోగపడే విధంగా అన్ని వసతులతో, అత్యాధునిక సదుపాయాలతో గ్రంథాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. సెంట్రల్ ఏసీతో పాటు డిజిటల్ లైబ్రరీ సౌక ర్యాన్ని కూడా నూతన లైబ్రరీలో అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నూతన గ్రంథాలయానికి శంకు స్థాపన చేసిన మంత్రి జగదీష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# బీజేపీ శ్రేణులు ఆశించిన స్థాయిలో పనిచేయట్లేదు!

- బీజేపీ గొంతుకగా మారి ప్రజల పక్షాన పోరాడాలి
- బీజేపీకి ఓటేయాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు
- కేసీఆర్ సర్కార్‌పై విసిగిపోయారు
- బీజేపీ స్టేట్ కౌన్సిల్ సమావేశంలో బండి సంజయ్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్6:**

బీజేపీ స్టేట్ కౌన్సిల్ సమావేశంలో బండి సంజయ్ రాజకీయ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ సర్కార్ పై విసిగిపోయిన ప్రజలు ఎప్పుడెప్పుడు ఓడించాలా? బీజేపీకి ఓటేయాలని ఎదురు చూస్తున్నారు అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ శ్రేణులు మాత్రం ఆశించిన స్థాయిలో యాక్టివ్ గా పనిచేయడం లేదు అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీ గొంతుకగా మారి ప్రజల పక్షాన పోరాడాలి.. ప్రతి బీజేపీ కార్యకర్తలో మోడీ ఆవహించాలి.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేదాకా పోరాడాలి అని బండి సంజయ్ పిలుపునిచ్చారు. కేసీఆర్ కనబడటం లేదని టెన్షన్ పడుతున్నారా? కేసీఆర్ బేషుగ్గా ఉన్నాడట.. చుక్క ముక్క వేసుకుని ఎంజాయ్ చేస్తున్నడట అని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ సడ్డకుడి కొడుకును ఇంటికి రానీయడం లేదు.. కేసీఆర్ కుటుంబంలో లొల్లి స్టార్టైందన్నారు. మోడీ చెప్పింది అక్షరాల నిజం.. కేసీఆర్ బట్టేబాజ్ మాటలు మాట్లాడతాడు.. కొడుకును సీఎం చేయాలనుకున్నాడు.. హరీశ్ రావు అలిగిండు.. కవిత ఇంట్లోనే మకాం వేయడంతో సీఎంను చేసే నిర్ణయాన్ని వాయిదా వేసిండు.. కేసీఆర్‌కు నిజంగా దమ్ముంటే, మనిషివైతే కేటీఆర్ ను సీఎం అభ్యర్థిగా ప్రకటించాలి అని బండి సంజయ్ డిమాండ్ చేశాడు. తెలంగాణపై కేసీఆర్ రూ.5 లక్షల కోట్ల అప్పు చేసిండు అని బండి సంజయ్ ఆరోపించాడు. వాటిని ఎట్లా తీరుస్తుందో బీఆర్ఎస్, చెప్పడం లేదు.. ఈ సమస్యకు ఏకైక పరిష్కారం మోడీ ప్రభుత్వం చూపుతుందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అప్పులు తీరతాయి.. లేకపోతే తెలంగాణ పరిస్థితి శ్రీలంకలా తయారయ్యే ప్రమాదముంది అని ఆయన చెప్పుకొచ్చారు. ప్రజలు బీజేపీ పట్ల విశ్వాసంగా ఉన్నారు. ఆదరిస్తున్నరు. అందుకు అనుగుణంగా కష్టపడి పోరాడి కేసీఆర్ పాలనను గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ గాలిలో కొట్టుకుపోతోంది.. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కాంగ్రెస్ కు అభ్యర్థులే లేరుని ఆయన ఆరోపించారు. కేవలం ఒక సెక్షన్ మీడియా కాంగ్రెస్ ను లేపుతోంది. అటు ఇటు కానోడిని ఎంత లేపితే మాత్రం సంసారానికి పనికివస్తాడా? కాంగ్రెస్ ది కూడా అదే పరిస్థితి అంటూ బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు.



శ్రీదేవి మరణంపై నోరు విప్పిన

# బోనీకపూర్

**బోనీ కపూర్** తన సతీమణి, దివంగత శ్రీదేవిని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2018లో బంధువుల కుటుంబంలో వివాహం కోసం దుబాయ్‌కు వెళ్లిన శ్రీదేవి ఫిబ్రవరి 24న కన్ను మూశారు. ఇటీవల బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీదేవి మరణం గురించి మాట్లాడారు ' స్క్రీన్ పై అందంగా, స్లిమ్‌గా కనిపించడం కోసం శ్రీదేవి తరచూ డైట్ చేస్తుండేది. ఆ విషయం పెళ్లయ్యాకే నాకూ తెలిసింది. ఉప్పు లేకుండా భోజనం తినొద్దని వైద్యులు వారించినా తను పట్టించుకోలేదు. దానివల్ల నీరసించి పడిపోయిన సందర్భాలు ఉన్నాయి. బీపీ సమస్యలు ఉన్నాయని, జాగ్రత్తగా ఉండమని వైద్యులు ఎంతగానో చెప్పారు. కానీ శ్రీదేవి సీరియస్‌గా తీసుకోలేదు. శ్రీదేవిది సహజ మరణం కాదు. ప్రమాదవశాత్తు మరణించింది. ఆమె మరణానంతరం దుబాయ్ పోలీసులు నన్ను ఒకరోజు పాటు విచారించారు. లై డిటెక్టర్ పరీక్షలు చేశారు. భారతీయ మీడియా నుంచి ఒత్తిడి ఎక్కువగా ఉన్న కారణంగానే నన్ను అన్ని రకాలుగా విచారణ చేస్తున్నట్లు చెప్పారు. శ్రీదేవి మరణంలో ఎలాంటి కుట్ర లేదని దుబాయ్ పోలీసులు నిర్ధారించారు. శ్రీదేవి చనిపోయిన తర్వాత నటుడు నాగార్జున నన్ను కలిశారు. క్రాష్ డైట్ కారణంగా శ్రీదేవి ఓసారి సెట్‌లో కళ్లు తిరిగి పడిపోయిందని, ఆ సమయంలో ఆమె పన్ను కూడా విరిగిందని చెప్పారు" అని బోనీకపూర్ అన్నారు.

# నవ్వినవ్వి పోవాల్సిందే..

## నవ్వకుండా ఉంటే టికెట్ డబ్బులు వాపస్

## మ్యాడ్ సినిమాపై డైరెక్టర్ సవాల్..




**టాలీవుడ్ స్టార్ యాక్టర్** జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్ వన్ ఆఫ్ హీరోగా నటించిన చిత్రం మ్యాడ్. యూత్‌ఫుల్ కాలేజ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని కళ్యాణ్ శంకర్ డైరెక్ట్ చేశాడు. అక్టోబర్ 6న (నేడు)థియేటర్‌లలో గ్రాండ్‌గా విడుదలైంది. మరి సినిమా ఎలా ఉందంటే.. కానీ అప్పుడప్పుడూ వస్తున్నాయి. చిన్న సినిమాలే కానీ మామూలు ఎంటర్‌టైన్మెంట్ ఇవ్వట్లేదు అవి. ఆ మధ్య సామజవరగమనా సినిమాతో అదిరిపోయే కామెడీ ఇచ్చాడు శ్రీవిష్ణు. దానికి ముందు జాతి రత్నాలు ఆ రేంజ్ కామెడీ ఇచ్చింది. ఈ రెండు సినిమాల తర్వాత తాజాగా మ్యాడ్ మళ్లీ అదే రేంజ్ ఎంటర్‌టైన్మెంట్ ఇచ్చింది. నా సినిమా చూస్తూ కాసేపు నవ్వకుం డా ఉండగలిగితే టికెట్ డబ్బులు వాపస్ ఇస్తా.. ఓ నిర్మాత ఇలాంటి కామెంట్స్ చేశాడంటే ఓవర్ కాన్ఫిడెన్స్ అనుకున్నారు కానీ నిజంగా తన కథపై ఎంత నమ్మకం లేకపోతే మీడియా ముందు ఓ నిర్మాత అలాంటి స్టేట్‌మెంట్ ఇస్తాడబ్బా అని ఎవరూ ఆలోచించలేదు. అది ఓవర్ కాన్ఫిడెన్స్ కాదు.. ఓన్లీ కాన్ఫిడెన్స్.. కంటెంట్ మీద కాన్ఫిడెన్స్ అని సినిమా చూసిన తర్వాత అర్థమవుతుంది. వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు నిర్మిస్తున్న సితార ఎంటర్‌టైన్మెంట్స్ మ్యాడ్ లాంటి కథను పిక్ చేసుకున్నపుడే సీన్ అర్థమైంది. ఇప్పుడు ప్రూవ్ అయింది. తెలుగులో కాలేజ్ కామెడీ డ్రామాస్ చాలా వచ్చాయి. హ్యాపీడేస్ నుంచి కేరింత వరకు ఎన్నో సినిమాలు వచ్చినా కానీ.. ఓంఆ వాటన్నింటికీ బాబు లాంటి సినిమా. అసలు ఈ సినిమా గురించి ఎక్కడ మొదలుపెట్టాలి.. ఎక్కడ ముగించాలో కూడా తెలియదు. అంతగా కామెడీ ప్రొవైడ్ చేసాడు దర్శకుడు కళ్యాణ్ శంకర్. ఒక్క నిమిషం కూడా గ్యాప్ ఇవ్వకుండా పంచుల వర్షం కురిపించారు మేకర్స్. రొటీన్ స్టోరీకి ఇంతకంటే రేసీ స్క్రీన్ ప్లే మరొకటి ఉండదు. ఒక సీన్ చూసి నవ్వుకునే లోపు మరో అదిరిపోయే సీన్ వచ్చింది. ఫస్టాఫ్, సెకండ్ హాఫ్ కాదు థర్డ్ హాఫ్ పెట్టినా చూసేట్లు తీసారు దర్శకుడు కళ్యాణ్. రెండు గంటలు అలా అయిపోయాయి అంతే. ముగ్గురు హీరోలు అదరగొట్టారు. లాజిక్ లేకుండా చూస్తే సినిమా కడుపులు చెక్కలైపోయేలా నవ్విస్తుంది. ఇంజనీరింగ్ కాలేజీలో ఉండే మజా ఏంటో ఈ సినిమాలో చూపించాడు డైరెక్టర్ కళ్యాణ్ శంకర్.



## 75వ సినిమా సైంధవ్‌తో

# ప్రేక్షకుల ముందుకు వెంకటేష్

**విక్టరీ వెంకటేష్** ల్యాండ్‌మార్క్ 75వ చిత్రం సైంధవ్. శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మాణంలో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. జనవరి 13న పండుగకు ఒక రోజు ముందు సైంధవ్ రాబోతున్నాడు అంటూ తాజా పోస్టర్ విడుదల చేశాడు. ఈ పోస్టర్‌లో వెంకటేష్, బేబీ సారాతో కనిపించారు. వెంకటేష్‌కు సంక్రాంతి మోస్ట్ సక్సెస్‌ఫుల్ సీజన్. గతంలో కూడా ఆయన నటించిన ఎన్నో చిత్రాలు సంక్రాంతికి విడుదలై సక్సెస్ సాధించాయి. చాలా కాలం తర్వాత వెంకీ చిత్రం సంక్రాంతి సీజన్ విడుదల కానుంది. వరుస సెలవులు సినిమాకు బాగా కలిసొస్తాయని మేకర్స్ అంటున్నారు. ఇప్పటికే ఈ చిత్రంలోని ఎనిమిది పాత్రలు వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరేమియా, సారా, జయప్రకాష్ డిఫరెంట్ పోస్టర్ల ద్వారా పరిచయమయ్యారు. ఇప్పటికే ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నా యి. దక్షిణాది భాషలతోపాటు హిందీ లోనూ ఈ చిత్రాన్ని విడుదల కానుంది.




## సుశాంత్ మరణం

# కుంగదీసింది

**బాలీవుడ్ హీరో** సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణించి ఈ ఏడాది జూన్ 13కి మూడేళ్లు పూర్తయింది. ఇప్పటికీ అతని కేస్ ఓ మిస్టరీగానే మిగిలిపోయింది. సుశాంత్ మరణం విషయంలో అతని స్నేహితురాలు రియా చక్రవర్తి ఎన్నో విమర్శలు ఎదుర్కొంది. ఆమె కారణంగానే సుశాంత్ ఆత్మహత్య చేసుకున్నాడనే రూమర్లు కూడా వచ్చాయి. పోలీసులు పలుమార్లు విచారించారు కూడా. ఇప్పటికీ ఆ కేసు ఓ కొలిక్కి రాలేదు. ఇంతకాలం మీడియాకు దూరంగా ఉన్న ఆమె తాజాగా ఓ వేడుక కారణంగా మీడియా ముందుకొచ్చిం ది. సశాంత్ మరణం తరువాత జీవితం పూర్తిగా మారిపోయింది అని తెలిపింది. ఆ మేరకు ఆమె మాట్లాడుతూ "జీవించాలనే సంకల్పం చాలా పెద్దది. మనం మనుషులం కాబట్టి జీవితంలో ఏది జరిగినా ముందుకు వెళ్లక తప్పదు. నా జీవితంలో ముఖ్యమైన వ్యక్తి సుశాంత. అతన్ని కోల్పోయాను. ఆ విషాదం నుంచి నేను సాధారణ స్థితికి రావడానికి చాలా సమయం పట్టింది. మెయిన స్ట్రీ?ట్రమ్ మీడియా, సోషల్ మీడియాలో నాపై ఎన్నో కథనాలు వచ్చాయి. అవి నన్ను కుంగదీయడంతోపాటు ఎంతో నష్టపోయేలా చేశాయి. చివరికి నేను ఏడవడానికీ వాళ్లు నాకు సమయం ఇవ్వలేదు. ఎన్నో సంఘర్షణలను దాటి ఇక్కడిదాకా వచ్చాను. ఇక సుశాంత్ లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిది. జీవితమంతా అతడిని మిస్ అవుతూనే ఉంటాను. నా స్నేహితుడు, సహచరుడు లేకుండా జీవించడం చాలా కష్టంగా ఉంది. కానీ, ముందుకు వెళ్లక తప్పదని రియా అన్నారు.

